GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాంఢ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మర్రిగూడ కమ్యూనిస్టుల్లో కలకలం..



- నిత్యం జనంలో తిరిగే లీడర్ కు చుక్కెదురు..
- డబ్బు పలుకుబడి, కులపిచ్చితో ఎర్రకులం..
- ఏండ్ల కొద్ది గద్దెపైన ఒక్కడి పెత్తనం... గతి మతి లేని నిర్ణయాలతో పార్టీకి చెడ్డపేరు..
- సర్వం తెలిసిన లీడర్ ను గుర్తించని అధిష్టానం..
- క్యాడర్ లేని లీడర్ గా మార్కెట్ లోకి కొత్త బిచ్చగాడు..
- నిజాయితీకి మారుపేరైన నాయకుడిని గుర్తించని ఎర్రదళం..
- రానున్న రోజుల్లో కష్టకాలంగా మారనున్న కంకి భవితవ్యం..
- కులాన్ని లెక్కలోకి తీసుకుంటున్న ఎర్రజండా.. దళితునికి దక్కని గౌరవం..

2లో

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):
పేదల పక్షాన నిలబడి పని చేసే కమ్యూనిస్ట్ పార్టీ(సిపీఐ) నిర్ణయాలలో నిజాయితీ, నిత్పక్షపాతం ఉంటుందనే అంటారు.. కానీ మర్రిగూడ మండలంలో పార్టీ మనుగడకు చిల్లు పెట్టే పరిస్థితి కనపడుతుందనే చెప్పుకోవాలి..! ఎన్నో ఏండ్ల నుండి ప్రజల కోసం ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే నాయకుడికి కాకుండా, దారిన పోయే కొత్త



## గంజాయి సేవిస్తున్న యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్,జూన్ 14: నిర్మానుష్య ప్రాంతంలో కూర్చుని గంజాయి సేవిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని సయ్యద్ నగర్‌లో నివసించే సయ్యద్ ఇబ్రహీం(25) అనే యువకుడు ఫాల్ సీలింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. శుక్రవారం రాత్రి ఎన్‌బీటీ నగర్‌లోని మేయర్ నివాసం సమీపంలోని ఖాళీ స్థలంలో సయ్యద్ ఇబ్రహీం మద్యం సేవిస్తూ ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న బంజారాహిల్స్ పోలీసులు అక్కడకు చేరుకొని ఇబ్రహీంను రెడ్ హ్యాండెగా పట్టుకున్నారు. అతడిని సోదా చేయగా ఐదు గ్రాముల గంజాయి లభించింది. ఈ మేరకు ఎన్‌డీపీఎస్ కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేశారు.

## జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు

- మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన
- సిఐటియు,ఎస్ డబ్ల్యూ ఎఫ్,ప్రజాసంఘాల నాయకులు
- ఐక్య పోరాటాల సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి
- ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు పిలుపు

2లో

# మర్రిగూడ కమ్యూనిస్ట్‌లో కలకలం..

దానయ్యకు మండల పగ్గాలు అందించే ఆలోచనలో పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది..! దళిత సామాజిక వర్గమనే బేధాన్ని కనపడేలా పార్టీ చర్చలు జరుపుతుందని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది..! పట్టుమని పది మందికి కూడా తెలియని ఆ వ్యక్తికి మండల బాధ్యతలు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏంటని అంతుచిక్కడం లేదు.. ఒకే సామాజిక వర్గాన్ని పెంచి పోషించే దిశగా అడుగులు వేస్తున్న, కమ్యూనిస్ట్ నాయకుల ఆలోచన ప్రజల శ్రేయస్సుపై దెబ్బపడేలా కనపడుతుంది.. ఏండ్ల కొద్ది ఒకే వ్యక్తిని గద్దెపై కూర్చోబెట్టడం, మూతి ముక్కు సరిగ్గా తెలియని వ్యక్తిపై ప్రేమ కనబరచటం అనేక సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు రాజకీయ అనుభవజ్ఞులు.. ప్రజా సమస్యలపై అధికారులతో తరచూ పోరాడే వ్యక్తికి, పార్టీ బాధ్యతలు ఇవ్వడానికి వెనకాడటంపై, కమ్యూనిస్ట్ నిక్కచ్చికి వెన్నుపోటని అంటున్నారు చాలా మంది.. పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ, పార్టీ పెద్దల అడుగు జాడల్లో నడిచే నాయకుడు దళితుడు కావడమే ఇందుకు కారణమా..!? డబ్బు పలుకుబడి చూడని కంకి నేడు అటువైపు కన్నెత్తి చూస్తుందా అంటూ అనేక ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నం అవుతున్నాయి.. మొన్న జరిగిన మహా సభలో జరిగిన చర్చ, పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు భవిష్యత్తు లేదని సూచిస్తుందని అనుకుంటున్నారు..! బూర్జువ పార్టీలు చేసే తప్పిదమే, నేడు కమ్యూనిస్ట్ పార్టీ చేస్తుందా అనే అనేక సందేహాలు వినిపిస్తున్నాయి..! పార్టీయే ప్రాణంగా, ప్రజల నడుమ తిరిగే లీడర్ కు మిగిలేది బూడిదేనా అంటున్నారు స్థానికులు..! డబ్బు ప్రతి వ్యక్తి సంపాదించగలడు, కానీ ప్రజల్లో పేరు సంపాదించుకోవటం కష్టమే.. అలాంటి ఎన్నో సవాళ్ళను ఎదురుకున్న దళిత కమ్యూనిస్ట్ నాయకుడికి గౌరవం దక్కడంలో పరిపూర్ణత లేదంటున్నారు మండల ప్రజలు.. పాత సీసాలో కొత్త సరుకు మాదిరిగా, పదే పదే పాసుపండ్ల దాసరా అన్న చందంగా తీసుకుంటున్న నిర్ణయాలు పార్టీ మనుగడను ప్రశ్నార్థకం చేస్తుంది.. ఇలాంటి భాధనే అనుభవించిన పెద్ద లీడర్, ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడంపై అనేక అనుమానాలకు ధారితీస్తుంది.. తనకు జరిగినట్లు తన అండర్లో పని చేసే పార్టీ నాయకులకు జరగవద్దని ఎందుకు ఆలోచన చెయ్యటం లేదనేది ప్రశ్నగా మారింది.. డబ్బున్న వారికే పదవి కట్టబెట్టే సంస్కృతిని కమ్యూనిస్ట్ పార్టీ పెంచి పోషిస్తుందా అనేది చూడాల్సి ఉంది.. ఇదే జరిగితే వెనకున్న వారి భవిష్యత్తు ప్రశ్నార్థకమనే చెప్పుకోవాలి...

# జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు




ఖమ్మం (క్రైమ్ మిర్రర్): ఆర్టీసీలో ఐక్య పోరాటాల సంఘం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని ఆర్టీసీ కార్మికులకు,ఉద్యోగులకు సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి,మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కల్యాణం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన జరిగిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆర్టీసీ కార్మికోద్యమాల చరిత్రలో ఐక్య పోరాటాల సంఘం గా ఆర్టీసీ కార్మికులందరి అభిమానాన్ని చూరగొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలకు పోరాటాల గుమ్మం ఖమ్మం నగరం వేదిక కావడం సంతోషకరమన్నారు.మహాసభల జయప్రదం కోసం సహకరిస్తున్న ఆర్టీసీ ఉద్యోగ,కార్మికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.ఖమ్మంలో జరుగుతున్న మహాసభలలో ఆర్టీసీ లో జరుగుతున్న పరిణామాలు,కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చలు, భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన జరుగుతుందన్నారు.అందుకని మహాసభల జయప్రదం కోసం ఆర్టీసీ ఉద్యోగులతో పాటు,ఆర్టీసీకి అనుబంధంగా ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న మహాసభల జయప్రదం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని అభినందించారు.జయప్రదం కోసం సహకరిస్తున్న వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్,ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రం,ఖమ్మం డిపో అధ్యక్షులు గడ్డం వెంకటయ్య,ఖమ్మం రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,సిఐటియు నాయకులు మీరా,రీజనల్ సహాయ కార్యదర్శి వి.రమేష్,డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,గుర్రం రామారావు, వి.సురేష్,రంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ బుద్ధి మారని మైనర్..!

**చిన్న వయసులో క్రైమ్ కెరియర్.. బెంగళూరు నుంచి మిర్యాలగూడ వరకు..**

**ఐదు ఖరీదైన బైకులు స్వాధీనం..చాకచక్యంగా కేసును చేదించిన వన్‌టౌన్ పోలీసులు**

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ జూన్ 14: చూస్తే మైనర్ బాలుడే.. కానీ చేష్టలు మాత్రం అతి మోస్తరు నేరస్థుడివి. అంతర్రాష్ట్ర బైక్ దొంగతనాలలో నిపుణుడిగా మారిన ఓ మైనర్ బాలుడిని మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుండి ఐదు ఖరీదైన బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ కె. రాజశేఖరరాజు కేసు వివరాలను వెల్లడించారు.ఈదులగూడ చౌరస్తా వద్ద వాహన తనిఖీల సందర్భంగా, ఓ బాలుడు పల్సర్ బైక్‌పై అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు తనిఖీ చేయగా, పత్రాలు చూపలేకపోయాడు. విచారణలో అతడు పాత నేరస్థుడిగా గుర్తించి, ఇప్పటికే పలు రాష్ట్రాలలో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లుగా తేలింది.ముందుగా హైదరాబాదులో, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగంచి ప్రోలు ప్రాంతంలో బైక్ దొంగతనాలు చేసిన అతడు, అప్పట్లో అరెస్ట్ అయినా జువైనల్ కోర్టుకు హాజరు చేసే సమయంలో తెలివిగా తప్పించుకున్నాడు. అనంతరం బెంగళూరుకు పరారై అక్కడే తలదాచుకొని దొంగతనాలను కొనసాగించాడని పోలీసులు తెలిపారు.తాజాగా మిర్యాలగూడ ఎస్సీ గురుకుల కాలేజీలో విద్యార్థి నందిపాటి తరుణ్ బైక్ అపహరణ ఘటన ఆధారంగా పోలీసులు పటిష్ట విచారణ చేపట్టి కేసును చేదించారు.ఈ కేసును సుస్పష్టంగా చేదించి నేరస్తుడిని పట్టుకున్న వన్‌టౌన్ సీఐ మోతీరామ్, ఎస్ఐ బి. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు ఎన్. శ్రీను, వీరబాబు, రాజు, ప్రసాదలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని అధైర్యపడవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి సూచించారు. పరిగి పట్టణంలోని 8వ వార్డు మున్నూరు వాడకి చెందిన సమీనా బేగం మైనుద్దీన్ ఇల్లు అకాల వర్షంతో కూలిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సమీనా బేగం నివాసాన్ని శనివారం పరిశీలించారు.వారికి మహిళా సంఘం ద్వారా 1లక్ష రూపాయలు మంజూరు చేయించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పరిగి పట్టణానికి చెందిన పుట్నాల బిబి నివాసాన్ని కూడా పరిశీలించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సమీనా బేగం పుట్నాల బిబి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు నూతన అధ్యక్షునిగా కే గోవర్ధన్ రెడ్డి ఎన్నిక

**ఈనెల 16న నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 40 అధ్యక్షునిగా కే గోవర్ధన్ రెడ్డి తో పాటు నూతన కార్యవర్గం ఈనెల 16న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. మైసిగండి లో గల ఎమ్ ఆర్ జీ ఫంక్షన్ హాల్లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సాయంత్రం 5 గంటలకు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ 40వ అధ్యక్షునిగా 2025 – 26 సంవత్సరానికి గాను కే.గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శిగా జి. శ్రీను, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి, పిఆర్ఓ గా ఎంఏ పాష, ఉపాధ్యక్షులుగా ఎంగలి బాలకృష్ణ, పి. వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, జాయింట్ సెక్రటరీగా కొరివి. వెంకటయ్య, టేమర్ గా చేగూరి. వెంకటేష్, టెల్ ట్విస్టర్ గా మోహన్ రెడ్డి, లియో చైర్మన్ గా లయన్ ఎం. అంజయ్య, ముఖ్య డైరెక్టర్లుగా ఏం. సునంద, ఎం. చంద్రశేఖర్, బి. వెంకటేష్, బండెల రామచంద్రారెడ్డి, బైరి కరుణాకర్ రెడ్డి, జూలూరి రమేష్, అర్థం మనోహర్, కండె ఓంకారం, కసిరెడ్డి రామ్ రెడ్డి లు ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 320ఏ జిల్లా గవర్నర్, లయన్ డి. కోటేశ్వరరావు, మాజీ గవర్నర్ ఇనిస్టాలేషన్ ఆఫీసర్ గా లయన్ ఎస్ ఎస్. శ్యామ్ కుమార్, లయన్ మాజీ మల్టిపుల్ చైర్మన్ లయన్ ఎస్ నరేందర్ రెడ్డి, ఎలక్ట్ గవర్నర్ జి. మహేందర్ కుమార్ రెడ్డి, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి, లయన్ ఫస్ట్ ఎలక్ట్ వైస్ గవర్నర్ సురేష్ జగన్నాని, మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, రీజియన్ చైర్ పర్సన్ ఎస్. జనార్ధన్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ జూలూరు లింగయ్య, మాస్టర్ సెర్మని డాక్టర్ వి. దామోదర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు పాషా తెలిపారు. అదేవిధంగా లియో క్లబ్ అధ్యక్షుడిగా శ్యాంసుందర్, సెక్రటరీగా లయన్ ఎన్. శశిధర్, ట్రెజరర్ గా లయన్ బి ధర్మేందర్ లు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. చార్టర్ నైట్ వ్యవస్థాపక దినోత్సవ చైర్మన్ గా ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, కో చైర్ పర్సన్ గా లయన్ చేగూరి. వెంకటేష్, లయన్ ఎండి. జహంగీర్ అలీ, లు పాల్గొని వ్యవస్థాపక దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలని క్లబ్ సభ్యులు విధిగా హాజరవ్వాలని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.

# తడి చెత్త పొడి చెత్తను వేరు చేయండి

**ప్రజలకు మున్సిపల్ మేనేజర్ జయరాజ్ పిలుపు**




**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పరిశుద్ధ కార్మికులకు అందించాలని ప్రజలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ జయరాజ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక మార్పు – అభివృద్ధికి మలుపు పేరిట ఈనెల 2వ తేదీ నుండి 100 రోజులపాటు పారిశుద్ధం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక అభివృద్ధి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని ఝాన్సీ లక్ష్మీబాయి పార్కులో మొక్కలను నాటడం, మొక్కలకు వర్మీ కంపోస్ట్ వేయడం, పార్క్ లో పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జయరాజ్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయని వారి నుండి చెత్తను సేకరించవద్దని ముందుగా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మొక్కలకు వాడే కంపోస్ట్ కూడా ఇంట్లోనే తయారు చేసుకోవాలని, తమ పరిసరాలలో మొక్కలను పెంచాలని కాలనీ వాసులను కోరారు. ఈ సందర్భంగా కాలనీ నాయకుడు సందీప్ అధికారులతో మాట్లాడుతూ తనతో పాటు బొట్ల తిరుపతి, గణపతి రావు, ప్రతాప్, దార్నోల్ శ్రీనివాసరావు, శివరామకృష్ణ, శరత్ రెడ్డి, వేముల శ్రీనివాస్, జానకిరామ్, త్రిమూర్తులు, రాంపుల్లారెడ్డి తదితర కాలనీ వాసులు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి గత మూడు సంవత్సరాలుగా పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సానిటేషన్ అధికారులు నాగేందర్ రెడ్డి, శ్రీకాంత్, హరితహారం ఇంచార్జ్ గంగాధర్, సిబ్బంది, పరిశుద్ధ సిబ్బంది కవిత, ఝాన్సీ పరిశుద్ధ కార్మికులు హరితహారం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**పార్క్ లోని అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి**

**- డివిజన్ నాయకుడు బొట్ల తిరుపతి**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని ఝాన్సీ లక్ష్మీబాయి పార్క్ లో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని శనివారం పార్కు కు వచ్చిన మున్సిపల్ అధికారుల దృష్టికి 2వ డివిజన్ నాయకుడు బొట్ల తిరుపతి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాథ పాలకవర్గం ఝాన్సీ లక్ష్మీబాయి పార్కు వచ్చినప్పుడు పార్కులో పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు లేవని వారి దృష్టికి తీసుకెళ్లగా పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ నాలుగేళ్లు గడిచినప్పటికీ హామీ హామీగానే మిగిలి పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు. పార్కులో రాత్రి వేళలో సరిపోయేంత వెలుగు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు పార్క్ అడ్డగా మారినందున పార్క్ లోకి మహిళలు చిన్నపిల్లలు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్క్ లో లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు పలుమార్లు అప్పటి కార్పొరేటర్ కు, మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ లైట్లు ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల జీవనశైలిని మెరుగుపరిచేందుకు పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని కొన్ని పరికరాలు ఏర్పాటుచేసిన ఆరు నెలల లోపే చెడిపోవడం జరిగింది. జిమ్ పరికరాలకు మరమ్మతులు చేపించాలని ఎన్నిసార్లు పాలకులకు, అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందన కరువైందని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మేనేజర్ జయరాజు మాట్లాడుతూ మున్సిపల్ ప్రత్యేక అధికారి అయిన కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ నాయకులు సందీప్, శివరామకృష్ణ, జానకిరామ్ ఎన్ ఆర్ ఐ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై దాడి: కేసు నమోదు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని వెల్దండ మండలం అల్లంతోట బావి, కల్యాణి వాగుతండా, రామోజీ తండా గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్, కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సారా అమ్ముతున్న వారిపై దాడులు చేసి 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. రత్లావత్ సురేష్ కళ్యాణి వాగు తండా నుంచి గుండాల గ్రామం వరకు ప్రతి రోజు నాటు సారా సరఫరా చేస్తున్నాడన్న సమాచారంతో దాడి చేయగా16 లీటర్ల నాటు సారా తో పాటు ఒక ద్విచక్ర వాహనాన్న స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఎస్సై వివేక్, సిబ్బంది రఘు, నార్య, భిక్షపతి, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగ తో మానసిక ప్రశాంతత కలుగుతుంది

**ఈనెల 21న నిర్వహించబోయే యోగా దినోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలి**

**కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షులు మాధవరం కాంతారావు**



**కూకట్ పల్లి, జూన్ 14 (క్రైమ్ మిర్రర్) :** యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత పాటు శారీరక దారుఢ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షులు మాధవరం కాంతారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 21వ తేదీన కూకట్ పల్లి లో నిర్వహించనున్న యోగ వేడుకలకు సంబంధించిన రివ్యూ సమావేశం శనివారం యన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పూర్తి చేసుకుంది. కార్యక్రమంలో భాగంగా యోగా వేడుకలు సజావుగా సాగేందుకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కాంతారావు స్వయంగా పరిశీలించారు. కాగ నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా ప్రతియేటా కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున యువతి యువకులు, ఆరోగ్యాభిలాషులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యోగ గురువు, శివుడు తో పాటు శ్రీకర్ రావు, పద్మయ్య, పవన్, వినోద్ గౌడ్, రమేష్, బీష్మో, బిజెవైయం వినోద్ అభియాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నాన్నకు ప్రేమతో ఫాదర్స్ డే ప్రత్యేకం

**నాన్న ఎందుకో వెనకబడ్డాడు**

**నాన్నంటే నమ్మకం.నాన్నంటే భరోసా.నాన్నంటే ధైర్యం.నాన్నంటే బాధ్యత**

**అంతటి గొప్పతనమున్న నాన్న గురించి మనం మాట్లాడుకునే మాటలు మాత్రం చాలా తక్కువ**

**తల్లి ప్రేమను అందరూ గొప్పగా కొనియాడతారు. కానీ నాన్న ప్రేమ గురించి చెప్పడానికి, ఆయనతో అనుబంధాన్ని వ్యక్తపరచడానికి ఎందుకో తడబడతారు అది భయమో , ప్రేమో తెలియని స్థితి**

**అనంతపూర్, క్రైమ్ మిర్రర్:** నాన్న ప్రేమ మాటల్లో కాదు, మౌనంలో వ్యక్తమవుతుంది.
నవమాసాలు మోసి కన్న తల్లి రుణం తీర్చుకోలేనిది ,అలాగే జీవితాంతం మన కోసం తన కలల్ని త్యజించి, మన కలల కోసం పోరాడే నాన్న కూడా అంతే గొప్పవాడు అందుకే ప్రతి సంవత్సరం జూన్ మూడవ ఆదివారం ఒక స్నేహితుడిగా ,మార్గదర్శకుడిగా,మన జీవితంలో నిలిచే అద్భుత వ్యక్తికి గుర్తుగాలి .ఫాదర్స్ డే ని జరుపుకుంటాం
అమ్మ నిన్ను ఈ లోకానికి పరిచయం చేస్తుంది
నాన్న ఈ లోకాన్ని నీకు పరిచయం చేస్తాడు
నాన్న ప్రేమ -మౌనానికి మరో పేరు
తల్లి ప్రేమను గుండెతో చూస్తాం
కానీ నాన్న ప్రేమను మనసుతో అనుభవిస్తాం
నాన్న కోపంలో చులకన కాదు
బాధ్యత ఉంటుంది.
ఆయన మౌనంలో నిర్లక్ష్యం కాదు
అపారమైన ప్రేమ దాగి ఉంటుంది.
తన కలల్ని పక్కనపెట్టి
మన కలల కోసం నిత్యం శ్రమించేవాడు నాన్న
అనారోగ్యంతో ఉన్నా పని చేయడం ఆపడు.
బాధలో ఉన్నా బాధ్యతను మరువడు.
పనికిసెలవు లేదు, ప్రేమకు అంతు లేదు
పిల్లల భవిష్యత్తు కోసం రోజూ పోరాడుతూనే ఉంటాడు.
పిల్లల ఎదుగుదలే అతని గమ్యం.
వారే అతని ఆశలు, వారే అతని ఆయుష్షు.
తన విజయాలకన్నా పిల్లల విజయాలకే ఎక్కువ ఆనందించేవాడు నాన్న.
నీ విజయాల వెనుక నిలిచే నిశ్శబ్ద శక్తి
పేరు లేని వెలుగు, మాటలేని మౌనం
గుర్తింపు లేకపోయినా,
పురస్కారాలు రాకపోయినా
నీ జీవితాన్ని నిర్మించిన శిల్పి ఆయనే.
వేరులా కనిపించకుండా,
చెట్టు నిలబడేలా చేసే శక్తిలా వుంటాడు నాన్న
నాన్న వున్నప్పుడు విలువ తెలియదు, కానీ లేకపోవడం మాత్రం తట్టుకోలేము.
నాన్న వెనకపడలేదు %-% మనమే ముందుకెళ్లి ఆయనను వెనకబడేలా చేసాం.

# ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న మైనింగ్ డిపార్ట్మెంట్ డిడిపడి పెద్దపల్లి జిల్లా

**ఈసీక్లియరెన్స్, ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా స్టోన్ మెటల్ క్వారీలు నిర్వహిస్తున్నారు: సంపంగి లక్ష్మణ్, లైసెన్సులుక్వారీ యజమాని**

**అక్రమ స్టోన్ మెటల్ క్వారీల నిర్వాహకులతో జిల్లా మైనింగ్ శాఖ అధికారి కుమ్మక్కయ్యారనే ఆరోపణలు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి**



**పెద్దపల్లి, జూన్ 14:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం స్టోన్ మెటల్ క్వారీ యజమాని సంపంగి లక్ష్మణ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జీడి నగర్, కన్నాల రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 493 లో తనకు స్టోన్ మెటల్ క్వారీ అనుమతి ఉన్నదని అన్నారు. సుమారు 14 స్టోన్ మెటల్ క్వారీలకు ఎలాంటి అనుమతులు లేవని, ఈసీక్లియరెన్స్ లేదని, అక్రమంగా బ్లాస్టింగ్స్ నిర్వహిస్తూ పనులు చేపడుతున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. అనుమతి లేని స్టోన్ మెటల్ క్వారీలలో అక్రమంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న యజమానులు జిల్లా మైనింగ్ శాఖ అధికారితో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. పలుమార్లు మైనిటగ్ శాఖ డి. ఏడి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. తన స్టోన్ మెటల్ క్వారీ ని నడవకుండా కొంత మంది వ్యక్తులు పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనుమతి లేని క్వారీలలో పనులు నిర్వహిస్తూ, అక్రమ బ్లాస్టింగ్ పాల్పడుతున్న క్వారీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని మీడియాతో తన గోడు వెల్ల బోసుకున్నాడు. అధికారుల అండదండలు, పర్యవేక్షణ లోపంతోనే స్టోన్ మెటల్ క్వారీలలో పనుల నిర్వహణ, అక్రమ బ్లాస్టింగ్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని స్టోన్ మెటల్ క్వారీలకు ఈసీక్లియరెన్స్ అనుమతి ఉన్నాయో తెలియాల్సి ఉంది. అనుమతి లేని క్వారీలలో పనులు నిర్వహించడం, అక్రమ బ్లాస్టింగ్ లకు పాల్పడటం, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో తెర వెనుక సంబంధిత శాఖల అధికారులు ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు మూట కట్టుకొంటున్నారు. క్వారీలలో ఎటువంటి సేఫ్టీ చర్యలు తీసుకోకుండా, సమయ పాలన లేకుండా, అక్రమ బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నారనే పలు ఆరోపణలు ఉన్నాయి. ఎప్పుడు, ఏ సమయంలో ఏ క్వారీలలో బ్లాస్టింగ్ లు జరుగుతుందో తెలియని స్థితిలో స్థానిక ప్రజలు ఉన్నారు. గత జనవరి 26 న సాయంత్రం 7:00 ప్రాంతంలో పాలకుర్తి (మం) జీడి నగర్ గ్రామ పంచాయితీ పరిధి లోని కన్నాల రెవెన్యూ శివారులో గల ఓ క్వారీలో అక్రమ బ్లాస్టింగ్ లు జరగడమే ఇందుకు నిదర్శనం. బ్లాస్టింగ్ కు కారణమైన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. స్టోన్ మెటల్ క్వారీలలో ఉపయోగించే బ్లాస్టింగ్ మెటీరియల్ సరఫరా, వాడకంపై పర్యవేక్షించే సంబంధిత శాఖ ఎవరిది... ఒక వేళ బ్లాస్టింగ్ మెటీరియల్ సంఘ విద్రోహ శక్తులకు చేరితే జరిగే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, దేశ వినాశనానికి ఎవరు కారణం.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా





**ప్రగతి నగర్ 1లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తా**

**ఆవు దూడ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.... అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు**

**కూకట్ పల్లి, జూన్ 14 (క్రైమ్ మిర్రర్) :** ప్రగతి నగర్ 1లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని, కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో ఆవు దూడ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి విజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 సొసైటీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో మాచర్ల విష్ణు ముందంజలో దూసుకుపోతున్నాడు. శనివారం సంక్షేమ సంఘం ఎన్నికలలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఆవు దూడ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రగతి నగర్ లో ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ మా వెన్నంటి తిరిగే మీకే మా ఓటు వేసి గెలిపిస్తామని ఓటర్లు మాచర్ల విష్ణుకు హామీ ఇచ్చారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ సమస్యాత్మక ప్రదేశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రజాక్షేత్రంలో ప్రధానంగా ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఈ తరుణంలో స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల అభిప్రాయాల మేరకు త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్య వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతుగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికంగా నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రగతి నగర్ 1 కాలనీ అభివృద్ధి పథంలో నడవాలి అంటే ఆవు దూడ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే కాలనీలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ప్రగతి నగర్ 1 కాలనీ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతారు అని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, రఘుగౌడ్, శంకర్ రావు, శ్రీనివాస్, బాలరాజు, వాణి, బ్రహ్మం, అనిత పాల్గొన్నారు.





## ఫతేనగర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, జూన్ 14 (క్రైమ్ మిర్రర్):** ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల శాస్త్రి నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్ లో స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సమస్యలపై పర్యటించారు. పర్యటనలో భాగంగా కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ కూలింది అని, కొన్ని చోట్ల చిన్న చిన్న డ్రైనేజ్ పైపులు లీక్ అవుతున్నాయని స్థానిక నాయకులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ త్వరలో అధికారులతో కలిసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కుతాడి రాములు, శివ శంకర్ గౌడ్, బద్రి శంకర్, ప్రవీణ్, ఎర్ర నర్సయ్య, విశ్వనాథ్ పాల్గొనారు.

## ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం విజయానికి సూచికగా ఉచితంగా 10 వేల పండ్ల, మొక్కల పంపిణి

**పండ్లు మొక్కలను పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, జూన్ 14 (క్రైమ్ మిర్రర్):** ఆపరేషన్ సింధూర్లో భారత సైన్యం విజయానికి సూచికగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్స్ లో వాసుదేవుడు ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, జస్టిస్ భవానీ ప్రసాద్, మిరియాల రాఘవ రావు, వాకాడ తిరుమలరావు, బసవాల శ్రీనివాస్, అంధే శ్రీరామ్ మూర్తి, యర్రా ఆనందరావు, దాసరి రంగారావు, మోటెపల్లి భరత్, హెచ్చ్ మూర్తి, వుచా రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఉచితముగా 10 వేల పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం, రక్తదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినీ ఇచ్చే కార్యక్రమాలు అని, ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చెయ్యాలి అని వాసుదేవుడు (జి హెచ్ ఎల్) మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్" కు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, మెగా అభిమానులు తధితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఆధిపత్య కుల మూడుముక్కలాటను ఓడిద్దాం... బీసీలను గెలిపించుకుందాం!!**

**జూన్ నుండి జులై వరకు సంచార నిరాహార దీక్ష యాత్ర... కామారెడ్డి నుండి కొడంగల్ వరకు**

**సంచార నిరాహార దీక్ష యాత్రను విజయవంతం చేయాలి**

**హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్**

**కూకట్ పల్లి, జూన్ 14 (క్రైమ్ మిర్రర్):** పల్లెల్లో స్థానిక సంస్థల సమరం మొదలైంది. ఉద్యమాల సమయంలో ఒకటిగా నిలబడిన బీసీ సమాజాన్ని ఎన్నికల సమయంలో ఒకటిగా నిలపడమే అగ్నిపరీక్ష అవుతుంది. ఆధిపత్య కుల పార్టీల వారు బీసీ సమాజాన్ని చీల్చి మూడు ముక్కలు చేయడానికి రకరకాల పథకాలతో ఊహల పల్లకిలో ఊరేగించే వాగ్దానాలతో అరచేతిలో వైకుంఠం చూపిస్తూ బీసీ సమాజాన్ని ముక్కలు చేసి, మూడు ముక్కలాట ఆడుకుంటారు. తల్లికి పిల్లకు ఎడబాపుతుంటారు. అన్నా చెల్లెలకు, అక్కా తమ్ముళ్లకు చివరికి భార్య భర్తలకు కూడా కొట్లాట పెడుతారు. డబ్బు, మద్యం ఏరులై పారుతుంటది. బీసీలను ఉద్ధరించింది తామేనంటూ ఉపన్యాసాలు దంచుతుంటారు. 42% రిజర్వేషన్లు చట్ట బద్ధం కాకపోవడానికి కారణం మీరంటే మీరు అని ఒకరి మీద దుమ్మెత్తి పోసుకుంటారు. చట్టబద్ధంగా కాకున్నా పార్టీ తరపున ఇస్తున్నమంటూ తమ గొప్పదనాన్ని కీర్తించాలంటారు. ఒక పార్టీ ఒక ఊర్లో బీసీకి ఇస్తే, ఇంకో పార్టీ మరో ఊర్లో బీసీకి ఇస్తుంది. లేదా రెండు పార్టీల తరపున బీసీలకు ఇచ్చినా లో లోపల అన్ని పార్టీలు కలిసి బీసీని ఓడించే కుట్రలకు తెర లేస్తుంది. బీసీ ఓట్లు చీలిపోయి ఆధిపత్య కుల వ్యక్తి గెలిచే వ్యూహాలకు పదును పెడుతుంటారు. అంతటా బీసీలు ఓడిపోతుంటారు. అందరూ శాకాహారులే రొయ్యల మూట మాయం అన్నట్టు అన్ని పార్టీలు 42 % ఇవ్వచ్చు అందరిని వోడించొచ్చు. మండల్ ఉద్యమ సందర్భంలో ఆధిపత్య కులాలు పార్టీల కతీతంగా వ్యవహరించింది మనం మరిచి పోవద్దు. మేమైతే బీసీలను నిలబెట్టినం, వాళ్ళు గెలవలేదు, మేమేం చేయాలని, బీసీలకు చైతన్యం లేదని తిరిగి బీసీ సమాజాన్నే నిందిస్తారు. కనుక ఎన్నికల సమయంలో బీసీ ఐక్యత చెదర కుండా వుండడం కోసం కృషి చేయాల్సిన బాధ్యత బీసీ ఉద్యమ సంస్థలపై మరింత ఎక్కువగా వుంది. ఇప్పటివరకు సభలు, సమావేశాలు, సదస్సులు, పాదయాత్రలు, ఆమరణ దీక్షలు ఎన్ని చేసినా ఈ ఎన్నికల సమయంలోనే అసలైన యుద్ధం ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చిన హామీ కామారెడ్డి డిక్లరేషన్ 42% కోసం ఎన్నో కోట్లోత్తూ వచ్చినం. గెలుపు గుర్రాల లేవని చెప్పి ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయలేదు. దీనివల్ల అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు రావాల్సిన టికెట్లు రానేలేదు. ముస్లిమేతరులు ఎవరైనా...ఎంత పెద్ద హేమా, హేమీలు నిలబడ్డా గెలవని పాత బస్తీలో బీసీలకు సీట్లు ఇస్తే పోటీ చేసి బలి కాబడ్డం. మంత్రి పదవులలో, అధికార నామినేటెడ్ పదవులలో అన్యాయం జరిగినా పోనీలే అనుకున్నం. కేంద్రం తెచ్చిన ఈడబ్ల్యూఎస్, రాష్ట్రంలోకి తెచ్చిన గత ప్రభుత్వం, యధాతథంగా అమలు చేసిన నేటి ప్రభుత్వం మన నిరుద్యోగ బిడ్డలకు అన్యాయం చేస్తుంటే మౌనంగా రోదించినం. కుల గణన జరుపాలని ఆమరణ దీక్ష జరిపితే చేసిన కుల గణన లో వున్న బీసీ ల లెక్క గల్లంతు అయ్యింది. గీ పల్లెల్లో నయినా న్యాయం దక్కుతుందని ఆశ పడ్డం. కాని చివరికి మిగిలింది మోసమే. చట్టబద్ధంగా 42 % ఇస్తామని చెప్పి పార్టీ తరపున 42 % ఇవ్వడం వల్ల బీసీ లకు మేలు చేయక పోగా కీడు చేసినట్లే అవుతుంది. బీసీలను బలిపీఠం మీద ఎక్కించడమే అవుతుంది. 78 సం,, స్వతంత్ర భారతంలో బీసీ లకు దక్కింది మోసమే. దేశంలోనూ, రాష్ట్రంలోనూ మూల వాసుల మై వుండి కూడా రెండవ తరగతి పౌరులుగా దౌర్భాగ్య కర పరిస్థితిలో జీవిస్తున్నం. ఆధిపత్య కులాల మాటలు నమ్మి ఎన్నో కోల్పోయినం. ఇక ప్రస్తుత ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితిలో పల్లెను గెలిచే అవకాశాన్ని జారవిడుచుకోవద్దు. పల్లెలే ఈ దేశానికి పట్టుగొమ్మలు. ఈసారి గాచి నక్కల పాలు చేసినట్టు కావద్దు. ఆదిపత్య కులాల పార్టీల మంచి చెడలతో మనకు పని లేదు. ఆ పార్టీలు బీసీలకు మంచి చేసే ప్రసక్తే లేదు. పులి పిల్లెప్పుడు ఎప్పుడు మేక పిల్లకు న్యాయం



చేయదు. నేడు తెలంగాణ పల్లె ను గెలిస్తేనే రేపు ఢిల్లీని గెలుస్తాం. మన దేశంలో అత్యున్నత చట్ట సభ పార్లమెంటులో జనాభా దామాషా బీసీ ప్రాతినిధ్యం సాధన కోసం జరిగే పవిత్ర యుద్ధం. నిజమయిన ప్రజాస్వామ్య యుద్ధం. కొన్ని రాష్ట్రాలలో బీసీలు అధికారంలో ఉన్నా తెలంగాణ బీసీ ఉద్యమంపైనే దేశ వ్యాప్త బీసీ ఉద్యమం ఆధారపడి వుంది. అప్పుడే ఈ దేశం నిజమైన ప్రజాస్వామ్య దేశంగా ఈ దేశం మన గలుగుతుంది. ప్రస్తుతం పార్లమెంటులో కేవలం 132 మంది బీసీ ఎంపీలు మాత్రమే ఉన్నారు. బీసీ జనాభా దామాషా ప్రకారం తక్కువలో తక్కువ 300 మంది బీసీ ఎంపీలు పార్లమెంటులో ఉండాలి. 300 బీసీ ఎంపీ లుంటే పార్లమెంటులో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు అనుకూలంగా చట్టాలు రూపొందుతాయి. తక్కువ జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రాతినిధ్యాన్ని అంగీకరించిన బ్రాహ్మణ, బనియాలు దేశంలో 56% వున్న బీసీలకు జనాభా దామాషా 300 పైగా బీసీ ఎంపీలుంటే తమ ఆధిపత్యం కూలిపోతుందనే భయంతో బీసీ జనాభా దామాషా ప్రాతినిధ్యానికి అంగీకరించడం లేదు. మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన ఆయుధంగా మాన్య కాన్షిరాం, బీసీ సమస్యనే ఈ దేశ సమస్యగా గుర్తించి 1990లో "మండల్ కమిషన్ అమలు కరో నహీ యే తో కుర్సీ కాలి కరో" అంటూ ఢిల్లీలో 48 రోజులపాటు ధర్నా చేశాడు. ఆ మహనీయుల స్ఫూర్తితో శాంతియుత పంథాలో హిందూ బీసీ మహాసభ, ఎలాంటి రాజకీయ, అధికార పదవులు ఆశించనని ప్రకటించిన బత్తుల సిద్దేశ్వర పటేల్ సారథ్యంలో బీసీ ల ఐక్యత కోసం, కామారెడ్డి డిక్లరేషన్ కోసం, దేశవ్యాప్త కుల గణన కోసం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో బీసీ దామాషా ప్రాతినిధ్యం కోసం, సభలు సమావేశాలు, పాదయాత్రలు, సైకిల్ యాత్రలు నిర్వహించింది. హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు హైదరాబాదులో 12 రోజులు ఆమరణ దీక్ష, ఢిల్లీలో 22 రోజుల ఆమరణ దీక్ష చేయడం జరిగింది. స్థానిక ఎన్నికల సమరంలో పల్లెల్లో బీసీ లను ముక్కలు కాకుండా కాపాడుకోవడం బీసీ ఆ యుద్ధంలో మొదటి అడుగుగా స్థానిక ఎన్నికలలో గెలుపుతో ముడిపడి వుంది. కనుక "అది పత్య కుల మూడు ముక్కలాటను ఓడిద్దాం, స్థానిక ఎన్నికల్లో బీసీ ని గెలిపించుకుందాం" అనే నినాదం తో హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, 42% హామీ ఇచ్చిన కామారెడ్డి నుండి పల్లె పల్లె తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజక వర్గం కోడంగల్ వరకు 22 రోజులపాటు చరిత్రలో ఎన్నడూ లేని సరి కొత్త పోరాట రూపం సంచార నిరాహార దీక్ష యాత్ర చేయనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ హక్కున చేర్చుకుంటుంది

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూన్ 14 (క్రైమ్ మిర్రర్) :** సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆస్తులమ్మి రాజకీయాలు చేస్తున్నామని పదవుల కోసం ఎప్పుడూ పాకులాడలేదని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తలు పార్టీ హక్కును చేర్చుకుంటుందన్నారు. పదవులు రాలేదని ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షుల నియామకాల కోసం దరఖాస్తులను శనివారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో సేకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దుర్గం భాస్కరరావు, కూకట్ పల్లి నియోజకవర్గ పరిశీలకురాలు పారిజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆశావాహుల నుంచి



దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరుగు తాయని నాయకులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. అధిష్ఠానం దరఖాస్తుల పరిశీలన అనంతరం డివిజన్ బ్లాక్ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందన్నారు.



# ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. 8వ డివిజన్‌లోని శ్రీనివాస కాలనీలో తడి చెత్త, పోడి చెత్త, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. 19వ డివిజన్ ఎస్‌టీ మైఖేల్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట్‌రెడ్డి, శానిటరీ జవాన్లు సురేష్, రాము పాల్గొన్నారు.







# 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అదృశ్యం



**బాలానగర్, జూన్ 14 (క్రైమ్ మిర్రర్) :** 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అదృష్టమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఐడిపిఎల్ గుడిసెలలో నివాసం ఉండే చిలుకా పల్లవి తండ్రి అంజబేయులు, వయస్సు "16 సంవత్సరాలు, ఓసిసి హైదరాబాద్‌లోని బండ్లగూడలోని చంద్రాయన్ గుట్ట మైనారిటీ హాస్టల్లో 9వ తరగతి చదువుకుంటుంది. కాగా విద్యార్థిని చిలుకా పల్లవి తండ్రి కూలి పనికి పోతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం తాను పనికి వెళ్లిన తర్వాత మూడు గంటల సమయంలో ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి బయటకు వెళ్లింది. చుట్టుపక్కల తెలిసిన వాళ్లను అడిగి తెలుసుకుని ఇంతకీ ఆచూకీ లభించకపోవడంతో తండ్రి బాలానగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పాదయాత్రకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**రాజపేట, క్రైమ్ మిర్రర్:** జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని చేర్యాల నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేస్తున్న చేర్యాల మండల నాయకుడు భూమిగారి రాజేందర్ కు రాజపేటలో ఘన స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, జలసాధన సమితి మండల కోఆర్డినేటర్ ఎర్రగోకుల జశ్వంత్,మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, ఎర్ర గోకులచంద్రయ్య, కుమ్మరి పుల్లయ్య,కాకల కమలాకర్, లింగాల సీతారాములు తదితరులు పాల్గొన్నారు





# బదిలీపై వెళ్తున్న దేవరకొండ ఎస్సై కోటేష్ కు ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం....

**దేవరకొండ టౌన్ జూన్ 14 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఆర్కే సేవా ఫౌండేషన్ తరుపున దేవరకొండ ఎస్సై గా విధులు నిర్వహించి ట్రాన్ఫర్ అయినా రువ్వ కోటేష్ కి ఆర్కె సేవా ఫౌండేషన్ తరుపున సన్మానం చేసి జ్ఞాపికను బహుకరించడం జరిగింది. అనంతరం ఆర్కె సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ... కోటేష్ ఎస్సై చేసిన సేవలను అభినందించి దేవరకొండకు వచ్చిన కొద్ది రోజులలోనే అందరికీ అందుబాటులో ఉండి ఫ్రెండ్లీ పోలీస్ గా అందరికీ సేవలందించేవారని అన్నారు. కోటేష్ సార్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు మాస్టర్ శ్రీను,అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఎండీ. ఉమేర్, కోచ్ సబ్బర్,రాజా, మాస్టర్ జగన్,గుండాల వెంకట్, కొండ ప్రేమ్ కుమార్, ఈ రామకృష్ణ, బ్రహ్మం,టీ ప్రతాప్, లింగం తదితరులు పాల్గొన్నారు...

# పార్టీకి అండగా ఉండే వారికి అందలం : పారిజాత నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లోని మూసా పేట్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సూచనల మేరకు పరిశీలకులుగా ఉన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ల స్థాయిల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ పార్టీ కష్టంలో ఉన్న సమయంలో అండగా ఉండేవారికి పదవులు ఇవ్వాలని ప్రజల మధ్య ఉండే కష్టపడే నాయకులకు డివిజన్ అధ్యక్ష పదవులు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజక వర్గ ఇంచార్జ్ బండి రమేష్ నియోజక వర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాములపల్లి లో శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామంలో ఇండేన్ పెట్రోల్ బంక్ సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ను పెగడపల్లి మండల ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మోకెనపెల్లి గోపాల్ మాట్లాడుతూ రాములపల్లి, నంచర్ల, దీకొండ గ్రామాల రైతులకు అందరికీ అందుబాటులో ఉండే సరసమైన ధరలకు వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, రోగ నివారణ మందులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదారి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



# వంగూరి ఏసు మరణం బాధాకరం: రమేష్

**కోదాడ జూన్ 14 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం నాలుగో వార్డ్ లో నివాసముంటున్న వంగూరు ఏసు మరణం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ ,కోదాడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, మందరపు అనంతరాములు అన్నారు వంగూరు ఏసు గత కొద్ది కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం సూర్యాపేట ప్రభుత్వ ఏరియల్ హాస్పిటల్ లో మరణించారు ఈ సందర్భంగా శనివారం మృతిని నివాస గృహానికి నాయకులు వచ్చి పార్దేవదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు నివాళులర్పించిన వారిలో వంగూరు యేసుపాదం, మాతంగి ప్రసాద్, చిన్నం జాన్ బాబు, మాతంగి కోటేశ్వరరావు, వంగూరి వెంకటరత్నం, పెద్దపంగు పాపారావు, గుండె రాజేష్, మాతంగ అశోక్ ,వంగూరి నాగేశ్వరరావు, మాతంగి సుందర్రావు ,కొంగల వెంకటేశ్వర్లు మాతంగి రమేష్, గొర్రె నరేష్ వంగూరి ప్రశాంత్ అళ్లూరి రాములు ఉన్నారు

# ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహణ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలో జోయా అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కలావతిబాయి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ఒక పుణ్య కార్యం. ఒక్కొక్కరికి ఇచ్చే రక్తం జీవితం ప్రసాదించే వరం వంటిది. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలు శస్త్రచికిత్సలు ప్రసవ సమయంలో అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణదాతలుగా మారవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ప్రతి ఆరోగ్యవంతుడు నియమితంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విశేష సేవ చేయగలుగుతారు. రక్తదానం వల్ల రక్తంలోని కొత్త కణాలు ఉత్పత్తి కావడంతో ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రామరావు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనా డాక్టర్ శర్మిల సిబ్బంది రామకృష్ణ ఎండి మహ్మూద్ అలీ జాయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ అనుప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి తమ మానవతా బాధ్యతను చాటుకున్నారు.



# రాంబాబు మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు: బత్తినేని

**కోదాడ జూన్ 14 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాయపూడి రాంబాబు మరణం గ్రామ శాఖ పార్టీకి తీరని లోటనిఈ సిపిఐ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాదు, ఎఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణలు అన్నారు రాంబాబు శుక్రవారం అకాల మరణం చెందటంతో శనివారం కమ్యూనిస్టు పార్టీ నాయకులు మృతుని నివాస గృహానికి వెళ్లి మృతుని పార్థవదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాంబాబు కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసారని తెలిపారు మృతుడు రాంబాబు తల్లి రాయపూడి జానమ్మ గతంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తరపున వార్డు నెంబర్ గా గెలిచారని గుర్తు చేశారు రాంబాబు కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అన్నివేళలా అండదండలుగా ఉండి ఆదుకుంటామని తెలిపారు అనంతరం కుటుంబాన్ని పరామర్శించి



ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు గొటేముక్కల కోటి నారాయణ ,పసుపులేటి గోవిందరావు, అల్వాల్ పురం గ్రామ శాఖ కార్యదర్శి నగేష్ కొండా కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ ,మాతంగి రమేష్ ,బంక వెంకటరత్నం మాతంగి సురేష్ , ఘాస్తం సుందరయ్య, నిడిగొండ రాంబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ పరిగి నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం

**జూలై 7న పరిగి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ దిమ్మలు నిర్మించి ఘనంగా జెండా ఆవిష్కరణ జరపాలి**


**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు మాదిగ యువత అందిపుచ్చుకోవాలి... ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** జులై ఏడున పరిగి నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించి ఘనంగా జండా ఆవిష్కరణ జరపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టు గల ప్రశాంత్ మాదిగ సూచించారు. శనివారం ఎమ్మార్పీఎస్, మరియు అనుబంధ సంఘాల పరిగి నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం పరిగి ఇంచార్జి సుభాష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ హాజరయ్యారు,దఅనంతరం సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాదిగలు ఉప కులాల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ నాయకత్వంలో 30 సంవత్సరములు అవిశ్రాంతంగా పోరాటనం చేసి ఎందరో తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి వర్గీకరణ సాధించుకున్నాం అని అన్నారు. ఈ విజయానికి సమాజం యావత్తు మనకు సహకారం అందించిందనీ అందుకు ఎమ్మార్పీఎస్ సమాజానికి రుణపడి ఉంటుందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను మాదిగ యువత అందిపుచ్చుకోవాలి అని వారు పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలకు ఇంచార్జిలను నియమించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమలను విజయవంతం చేయలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి,ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్రె భరత్ కుమార్ మాదిగ,జిల్లా సీనియర్ బనాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు మాదిగ,లాజర్ మాదిగ, కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాదిగ, చౌడపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులన్న మాదిగ, దోమ మండల ఉప అధ్యక్షుడు వెంకట్ మాదిగ, టిఎంటిఎఫ్ పరిగి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరేందర్ మాదిగ, పూడూర్ మండల ఏపీఎం బంద్యన్న మాదిగ, పూడూరు మండల ఇంచార్జి చిడిగిద్ద కిష్టన్న మాదిగ, వెంకట్ మాదిగ, సాయిలు మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు మొగులన్న మాదిగ,సాలే వెంకటేష్ మాదిగ, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అశోక్ మాదిగ, శ్రీను మాదిగ, పుర్రా బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ కులక్చర్ల మండల అధికార ప్రతినిధి మొగులయ్యా మాదిగ,కృష్ణయ్య మాదిగ,పోతగల్ల కృష్ణ మాదిగ,భాను మాదిగ,స్వామి మాదిగ, రాంచందర్ మాదిగ,డి,వెంకట్,శ్యామ్ మాదిగ, నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శివారులో గమత్తు లోకం.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఫామ్‌హౌస్, రిసార్ట్స్

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్స్‌లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. గతంలో రేవ్ పార్టీలకు స్థావరంగా ఉన్న ఆయా ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్స్‌లలో నేటికి గుట్టుచప్పుడు కాకుండా అన్నిరకాల ఈవెంట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా వీటిల్లో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకున్నా ఈవెంట్లకు ఫామ్‌హౌస్, రిసార్ట్స్‌లను అద్దెకు ఇస్తున్నారు. ఆబ్కారీ శాఖ అనుమతి లేనిదే మద్యం వినియోగం ఉండే ఈవెంట్‌కు అంగీకరించకూడదు. పోలీసు శాఖ అనుమతి లేనిదే డీజేకు అనుమతించకూడదు. ప్రస్తుత పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. మంగ్లీ ఘటనతో రిసార్ట్స్, ఫామ్‌హౌస్ నిర్వాహకుల కక్కుర్తి బయటపడింది. ఈ ఘటనలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా మద్యం వినియోగానికి సదరు రిసార్ట్స్ నిర్వాహకులు అనుమతివ్వడం గమనార్హం



# రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని, ప్రతి మున్సిపాలిటీలోనూ, డివిజన్‌లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపధికన చేపడుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8,9,10,11 డివిజన్‌లలో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. మొత్తం 6.93 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రై నేజీ, రోడ్ల వైడనింగ్ పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దు తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ, సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి, నాయకులు, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సంగారెడ్డి,సుమన్ గౌడ్, మాలకి రత్నం,బాబురావు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# బాధ్యతకు మరో పేరు... గులాం సుభానీ

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ జూన్ 14:** ఆయన జీవితాన్ని ఒక పదంలో వివరించాలంటే %-% "బాధ్యత" అనాలి. వినయం, శ్రద్ధ, సమర్పణ... ఈ మూడు మాణిక్యాలే గులాం సుభానీ జీవన సారాంశం. ప్రభుత్వ ఉద్యోగిగా అనేక పదవుల్లో ఉన్నా, తన ప్రతి కర్తవ్యాన్ని ఓ పూజలా చేశారు. తండ్రిగా తన సంతానానికి మార్గదర్శకుడిగా, సమాజానికి ఆదర్శంగా నిలిచారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ప్రారంభమైన ఆయన సేవా యాత్ర, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, ఆపై డిప్యూటీ తహశీల్దార్‌గా కొనసాగింది. ప్రతి పదవిలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తక్కువలో తక్కువ సమయంలో సమస్యలు పరిష్కరించే నిబద్ధతతో పనిచేశారు. అందుకే ఆయనకు ఉత్తమ ప్రభుత్వ సేవకునిగా పలు సార్లు అవార్డులు లభించాయి. సభ్యత, శాంతియుత వ్యవహారం, మానవత్వం ఆయన లక్షణాలు. అధికారిగా ఉన్నప్పుడు కూడా అధికారంలో గర్వం ఎరుగని ఆయన, ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించేవారు. సహచరులు, ప్రజలు అందరూ ఆయన్ను "ఒక మంచి మనిషి"గా గుర్తుపెట్టుకున్నారు. తన జీవితాన్ని మహమూదా బేగంతో కలిసి మలిచారు. కుటుంబం ఆయనకు ఒక చిన్న సంస్కార కేంద్రం. విద్య విలువలతో కూడిన అనురాగబంధాన్ని నిర్మించారు. వారి నలుగురు సంతానంలో ముగ్గురు %-% లతీఫ్, మొయిద్, వసీమా తబస్సుం ప్రభుత్వ వైద్యులుగా ప్రజల సేవలో నిలిచారు. ఫరీద్ కూడా ప్రభుత్వ ఉద్యోగిగా వారి మార్గాన్ని అనుసరిస్తూ,



సేవార్ధంగా ముందుకు సాగుతున్నాడు.గులాం సుభానీ పిల్లలతో తన జీవితాన్ని కేవలం తండ్రిగా గడపలేదు... ఓ గురువు, ఓ మార్గదర్శి, ఓ ప్రేరణాత్మక శక్తిగా నిలిచారు. వారి సంతానం కూడా నేటికి తమ పనితనంలో ఆయన విలువల ప్రతిరూపంగా మారారు. సంభ్రమంగా కాదు, సమర్పణతో ఆయన జీవితం గర్వపడేలా కాక, గురుతు పెట్టుకోవాల్సిన ఒక పాఠం. ఈ పితృదినోత్సవం రోజున, గులాం సుభానీ లాంటి నిబద్ధతా తండ్రుల్ని గుర్తు చేసుకుంటూ, వారి జీవితం మనందరికీ ఓ ప్రేరణగా నిలవాలి.

# బంజారా బిడ్డ మిము మరువదు ఈ గడ్డ

**ఖమ్మం జూన్ 14(క్రైమ్ మిర్రర్):** తన చివరి శ్వాస వరకు గిరిజనుల హక్కుల కోసం... గిరిజనుల సంక్షేమం కోసం... వైరా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పరితపించిన మహా నేత, బంజారా ముద్దుబిడ్డ, వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ అకాల మరణం గిరిజన ఉద్యమాలకు, సమకాలిన రాజకీయాలకు తీరనిలోటని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఎస్ బీ ఐ టీ విద్యా సంస్థల అధినేత ఆర్ జె సి కృష్ణ, మదన్ లాల్ సోదరుడు భానోత్ సుందర్ లాల్, డీ సి సి బి మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కూరాకుల నాగభూషణం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం, మహిళా న్యాయవాది షేక్ నజీమా, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరన్న నాయక్ అన్నారు. శనివారం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన వివిధ సామాజిక సంఘాల ప్రముఖులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, మహిళా సంఘాలు సహా, కవులు, రచయితలు, గాయకులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగానూ, తాను ఎమ్మెల్యేగా లేకపోయినా ప్రజల అభివృద్ధి కోసం భానోత్ మదన్ లాల్ అలుపెరగని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా సాధారణ పేద కుటుంబం నుంచి వచ్చిన మదన్ లాల్ ఆత్మవిశ్వాసంతో, అంచలంచలుగా ఎదిగి సమాజంలో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి తన జాతి కోసం తన జాతి సంక్షేమం కోసం శాసనసభలోను శాసనసభ బయట విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన అకాల మరణం గిరిజన ఉద్యమాలకు, దళిత, బహుజన సామాజిక వర్గాల ఐక్య పోరాటాలకు, ఆయా శ్రేణులకు తీరని లోటని వారన్నారు. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి అనే చిన్న గ్రామం నుంచి తొలిత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగారని అన్నారు. ప్రజల కోసం చేసిన ఉద్యమాల ఫలితంగా తాను కేసులపాలై సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాన్ని సైతం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించి కూడా ప్రజల కోసం పదవిని త్యాగం చేయాల్సి వచ్చింది అని గుర్తు చేశారు. తను ప్రాతినిధ్యం వహిస్తున్న వైరా నియోజకవర్గంలో పాటు తను పుట్టి పెరిగిన రఘునాథపాలెం మండలాన్ని సైతం అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత బానోత్ మదన్ లాల్ దే అని అన్నారు. ఖమ్మం నగరం నడిబొడ్డున



బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ లోను, భవన నిర్మాణాన్ని చేపట్టడంలోనూ మదన్ లాల్ ఎంతో కృషి చేశారని పలువురు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకెళ్లి ఆయన గురించి చైతన్యం కలిగించడంతోపాటు ఆయన కలలుగన్న గిరిజన సంక్షేమం కోసం కృషి చేయడమే మనందరం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఆయన తనయుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలుగని నిజం చేసుకున్నారని గుర్తు చేశారు. ఆనందంగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో ఆయన తిరిగినాని లోకాలకు వెళ్లడం ఆయన కుటుంబానికి తీరని నష్టమని అయినా ఆయన కుటుంబానికి మనందరం అండగా నిలుస్తామని ఒకరికొకరు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన మృతులకు మదన్ లాల్ మృతికి సూచనగా రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సంస్మరణ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్, శోభన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బీ పీ నాయక్, ఉపేంద్ర బాయి, శంకర్ నాయక్, భీముడు నాయక్, మంగ్యా నాయక్, శ్రీనివాస్ నాయక్, నెహ్రు నాయక్, సుశీల భాయి, జ్యోతిబాయి, త్రివేణి భాయి, బహుజన ఉద్యమకారులు షేక్ నజీమా, పి రాంబాబు, నరేంద్ర, కాపు ఆదినారాయణ, లింగబోయిన లక్ష్మణ్, తిరుపతి యాదవ్, లలిత నాయక్, రవి నాయక్, గుండెపోగు అఖిల్, రావుల వెంకటేశ్వర్లు, గొట్టిముక్కల శ్రీనివాస్, సంజీవరావు, నాగేశ్వరరావు, వీరనారిమణుల ఆశయ సాధన సమితి కమిటీ నాయకురాలు స్పందన, సరోజినీ, లక్ష్మి, ఝాన్సీ, చందు, ప్రమీల, సుభద్ర, నాగేంద్ర, కవిత, లత, కోమలి తదితరులు పాల్గొన్నారు.